తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, ఆగస్టు 13, 2025 | సంపుటి-1 సంచిక-244 పేజీలు-12
The Largest Readers Local Digital Daily

## ప్రమాదాలు జరిగితే సహాయక చర్యలు చేపట్టాలి

- ప్రతి క్లస్టర్‌లో అధునాతన పరికరాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి
- ప్రమాదం జరిగినప్పుడు తీవ్రతను తగ్గించేందుకు అన్ని చర్యలు చేపట్టాలి
- ప్రమాదం జరిగిన అన్ని శాఖలకు సమాచారం అందించాలి
- అన్ని క్లస్టర్లలో ప్రమాదకరమైన పరిశ్రమలను గుర్తించాలి
- సంగారెడ్డి కలెక్టర్ పీ.ప్రావీణ్య

2





జాయింట్ సర్వే చేసిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు

శివంపేట తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన దృశ్యం (ఫైల్)

# కరీంకుంటను మింగిన రాబందులు !

### శివంపేట మండలం కొంతాన్‌పల్లిలో మాయాజాలం



మంగళవారం జాయింట్ సర్వే చేసిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు

- జాయింట్ సర్వేలో వెల్లడి
- గత సర్వేయర్ల తప్పుడు నివేదిక
- కరీంకుంటలో ఎకరన్నర మాయం
- వెంచర్ పేరులో అమ్మకాలు
- చర్యలు తీసుకోని ఇరిగేషన్ శాఖ

3

అధికారుల నిర్లక్ష్యం... ఉదాసీనత..కబ్జాదారులకు వరంలా మారింది. ప్రజలకు ఏ అవసరం వచ్చినా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిదిగా ఉన్న ఓ నాయకుడు ఏకంగా ఇరిగేషన్ శాఖకు చెందిన కుంటను కబ్జా చేయడం విడ్డూరంగా ఉంది. మరీ ముఖ్యంగా రైతుల సమస్యలను పరిష్కరించే బాధ్యతగల పదవిలో ఉన్న నాయకుడే దీనికి సూత్రధారి అని తెలిసి రైతులు, గ్రామస్తులు మండిపడుతున్నారు. అధికారులను లొంగదీసుకొని అసలు కుంట కబ్జాకు గురికాలేదని తప్పుడు నివేదికలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కింది. గతంలో ఓ సర్వేయర్ ఇచ్చిన తప్పుడు నివేదిక వల్ల కుంట పరిధిలోని ఆయకట్టు రైతులంతా నష్టపోయే దుస్థితి ఏర్పడింది. అయినా పట్టువదలని విక్రమార్కుడిలాగ రైతులు, గ్రామస్తులు అధికారులపై ఒత్తడి తీసుకురావడంతో మంగళవారం ఇరిగేషన్, రెవెన్యూ జాయింట్ సర్వే చేపట్టగా అసలు రహస్యం బయటపడిన ఘటన మెదక్ జిల్లా శివంపేట మండలం కొంతాన్‌పల్లిలో జరిగింది. దాదాపుగా ఎకరన్నర వరకు కుంట కబ్జాకు గురైందని నిర్ధారించారు. అయితే కుంట కబ్జాకు గురైందని స్పష్టమైనా ఇరిగేషన్ అధికారులు నోటీసులు ఇవ్వకుండా వేచిచూడడం వెనుక అంతర్యమేమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు.

-శివంపేట, (సిరిన్యూస్)

## కార్డెన్ సెర్చ్

- అనుమానితుల సమాచారం అందించాలి
- సరైన పత్రాలు లేని 134 మోటర్ సైకిల్స్
- 13 ఆటోలు, 2 కార్లు, 1 ట్రాలి వెహికల్ సీజ్
- మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్

6



## సైబర్ నేరాలపై అవగాహన కలిపించాలి

- సైబర్ నేరాల కట్టడిలో సైబర్ వారియర్స్ బాధ్యత కీలకం
- సైబర్ వారియర్స్ టీషర్ట్స్ అందజేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




4

## రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు

- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భద్రతా చర్యలు చేపట్టాం
- అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకి రాకూడదు
- జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- అత్యవసర పరిస్థితిలో కంట్రోల్ రూమ్ 08455 27655 ను సంప్రదించాలి
- సంగారెడ్డి కలెక్టర్ పి.ప్రావీణ్య, మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

5



వీసీలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

# ప్రమాదాలు జరిగితే సహాయక చర్యలు చేపట్టాలి

- ప్రతి క్లస్టర్‌లో అధునాతన పరికరాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి
- ప్రమాదం జరిగినప్పుడు తీవ్రతను తగ్గించేందుకు అన్ని చర్యలు చేపట్టాలి
- ప్రమాదం జరిగిన అన్ని శాఖలకు సమాచారం అందించాలి
- అన్ని క్లస్టర్లలో ప్రమాదకరమైన పరిశ్రమలను గుర్తించాలి
- జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 12 (సిరి న్యూస్) :** హైరిస్క్ కర్మాగారాలలో ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పరిశ్రమల యాజమాన్యానికి కార్మికులకు అవగాహన కల్పించాలి. సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పరిశ్రమలలో ప్రమాదం జరిగి స్థలాలు తనిఖీ చేయాలి. పరిశ్రమలలో ప్రమాదాలు జరిగితే తక్షణమే సహాయక చర్యలు ప్రారంభించేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళ వారం జిల్లాలోని హైరిస్క్ కార్మాగారాలలో భద్రతా ప్రమాణాలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై పరిశ్రమలు , కార్మిక శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఐల తో పాటు మిగిలిన క్లస్టర్లలో ఇక్కడ ప్రమాదం జరిగిన ఆయ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో తక్షణమే స్పందించేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇటీవల జరిగిన సిగాచి పరిశ్రమ విషాదం తర్వాత పరిశ్రమల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో సిగాచి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని క్లస్టర్లలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రత్యేక బృందాలను 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలన్నారు ప్రమాదం జరిగిందన్న సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద తీవ్రతను తగ్గించడంతోపాటు అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టేలా వివిధ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని హై రిస్క్ కర్మాకారాలు సందర్శించి అంచనా వేసే కమిటీ సభ్యులు ఆయా పరిశ్రమలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన భద్రతా చర్యలు పరిశ్రమ యాజమాన్యం చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలు సందర్శించిన సమయంలో పరిశ్రమల యాజమాన్యం నుండి కార్మికుల పూర్తి వివరాలు సేకరించి ప్రమాదకర పరిస్థితులపై ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు పరిశ్రమలు ఉన్నాయా అవి పని చేస్తున్నాయా లేదా సరిచూసుకోవాలన్నారు అత్యవసర పరిస్థితులలో చేపట్టాల్సిన ప్రతిస్పందన చర్యలపై కార్మికులకు పరిశ్రమల యాజమాన్యానికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు ప్రమాద నివారణలో భాగంగా సెల్ఫ్ కంప్లైయెన్స్ చెక్లిస్ట్ ను ప్రతి హైరిస్ గా పరిశ్రమలు తప్పనిసరిగా సిద్ధం చేసి చట్టబద్ధ పత్రంగా పరిగణించాలని కలెక్టర్ సూచించారు. ఇందులో ప్లాంట్ లేఅవుట్లు అగ్నిమాపక డ్రాయర్లు నిల్వలో ఉన్న లేదా వినియోగించే రసాయనాల పూర్తి జాబితా ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులకు పరిశ్రమల యజమాన్యాలకు వివిధ శాఖల అధికారులకు సూచించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లాలోని పరిశ్రమలను ప్రత్యేకంగా క్లస్టర్లుగా విభజించి విపత్తు సంసిద్ధత మరియు రక్షణ ప్రణాళికలు సిద్ధం చేయించినట్లు కలెక్టర్ తెలిపారు.

### భద్రత ప్రమాణాల లో రాజీలేదు

జిల్లాలోని పరిశ్రమలు అన్ని రకాల భద్రతా ప్రమాణాలు అమలు చేసే విధంగా ఆయా శాఖల అధికారులు రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు భద్రతా తనిఖీ ఒక వేధింపు చర్యకాకుండా కార్మికుల భవిష్యత్తు పరిశ్రమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సిన కార్యక్రమంలో చూడాలని అధికారులకు సూచించారు యజమాన్యాలు అనవసరంగా వేధించద్దని కలెక్టర్ సూచించారు చిన్నచిన్న పెట్టుబడులతో అంతర్నిర్మిత భద్రతా వ్యవస్థలను అభివృద్ధి చేస్తే ప్రామాణాస్తం తగ్గించవచ్చని ఆమె అన్నారు. అన్ని పరిశ్రమలలో పేలుడు ఉపశమన పానెల్ లు భద్రత ఉపశమన వాల్వులు రియాక్టర్లకు పగిలిపోయే డిస్క్ వంటి లోపాలను వెంటనే సరి చేయాలని యజమాన్యాలను ఆదేశించారు

### రెండు నెలల్లో తనిఖీ ప్రక్రియ పూర్తి

జిల్లా స్థాయి కమిటీలు వెంటనే షెడ్యూలు ప్రకారం తనిఖీలు ప్రారంభించి రెండు నెలలు మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. తనిఖీల్లో గుర్తించిన లోపాలను వెంటనే పరిష్కరించేలా పరిశ్రమల యాజమాన్యంతో సమన్వయం కొనసాగుతుందన్నారు. ఈ సెన్సిటైజేషన్ డ్రైవ్ కేవలం తనిఖీ మాత్రమే కాకుండా పరిశ్రమలో భద్రత సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

### అన్ని పరిశ్రమలు సీసీటీవీలో తప్పనిసరి ఎస్పీ పరతోష్ పంకజ్

జిల్లాలోని అన్ని పరిశ్రమలలో సీసీటీవీలో నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ పరతోష్ పంకజ్ పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు పరిశ్రమల భద్రతలో సిసి టీవీ నిగా కీలకమైన ప్రతి ముఖ్యమైన ప్రదేశంలో కేవలం సక్రమంగా పనిచేయాలన్నారు చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా ఫుటేజ్ లో నిల్వ చేయడం ద్వారా ప్రమాదా నివారణ దర్యాప్తులో ఇది సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కె.గౌరీ శంకర్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తెలంగాణ ఫ్యాక్టరీల డైరెక్టర్, వై.మోహన్ బాబు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తుల్జా నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

- ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90 ఆవిర్భావ దినోత్సవం
- గురుకుల విద్యార్థులకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి
- ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి
- ఏఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ విజేత







**మెదక్ కలెక్టరేట్ ఆగష్టు 12 (సిరి న్యూస్):** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మెదక్ జిల్లా కేంద్రంలోనీ బాయ్స్ జూనియర్ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ విజేత ముఖ్యఅతిథిగా హాజరై,మెదక్ జిల్లా కార్యదర్శి దినకర్ తో కలిసి ఏఐఎస్ఎఫ్ జండాను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని, స్వాతంత్రం రాకపూర్వమే 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్టం, లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భావించిందన్నారు.కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమే అని,నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలలలో కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని,పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మెస్,కాస్మోటిక్ చార్జీలు ధరల కనుగుణంగా పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని,విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని అన్నారు.గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలన్నారు. అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు,ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులకు విద్యార్థి లోకం ఎల్లపుడు విజయవంతం చేయాలని,విద్యార్థులకు అండగా ఏఐఎస్ఎఫ్ జెండా ఎల్లప్పుడూ ఉంటదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆశ రాజు,ఉపద్యాక్షులు పాపయ్య, కౌశిక్,సూరజ్, అర్షప్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులకు షోకాజ్ నోటీసులు

- కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 12 (సిరి న్యూస్) :** సదాశివపేట సామాజిక ఆసుపత్రికి చెందిన ఏడుగురు వైద్యులకు నోటీసులు, మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ చేసిన సమయంలో ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ఆసుపత్రికి చెందిన ఏడుగురు వైద్యులకు కలెక్టర్ ఆదేశాల మేరకు డి సి హెచ్ ఎస్ సంగారెడ్డి షోకాస్ నోటీసులు జారీ చేశారు. షోకాజ్ నోటీసులు అందుకున్న వారిలో డాక్టర్ విజయ శంకర్ డిప్యూటీ సివిల్ సర్జన్, డాక్టర్ పి వి ఎస్ ఎన్ ఎన్ సత్యనారాయణ (డి ఏ ఎస్), డాక్టర్ దివాకర్ (సి ఏఎస్), డాక్టర్ ఎస్ యాదగిరి (సి ఎస్ ఎస్), డాక్టర్ జి మల్లికార్జున్ (సి ఎస్ ఎస్), డాక్టర్ కె. ఉమామహేశ్వరి (సి ఎస్ ఎస్), డాక్టర్ రత్న సాయి (సిఏఎస్)లకు కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా, డి సి హెచ్ ఎస్ సంగారెడ్డి షోకాజ్ నోటీసులు జారీ చేశారు



# కరీంకుంటను మింగిన రాబందులు !

## శివంపేట మండలం కొంతాన్‌పల్లిలో మాయాజాలం

- జాయింట్ సర్వేలో వెల్లడి
- గత సర్వేయర్ల తప్పుడు నివేదిక
- కరీంకుంటలో ఎకరన్నర మాయం
- వెంచర్ పేరులో అమ్మకాలు
- చర్యలు తీసుకోని ఇరిగేషన్ శాఖ

**శివంపేట. ఆగస్టు 12 ( సిరిన్యూస్):** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామం లోని కరీంకుంట ఆక్రమణకు గురైంది. గత నాలుగు సంవత్సరాలుగా కుంట కబ్జాకు గురవుతుందని రైతులు, గ్రామస్తులు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు. గతంలో సర్వే చేపట్టగా సర్వేయర్ ఇచ్చిన తప్పుడు నివేదికతో దాదాపు 30 రైతు కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నారు. కరీం కుంట 3.5 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ కుంట పరిధిలో 35 ఎకరాల ఆయకట్టు సాగువుతుంది. అయితే గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి తన భూమికి ఆనుకొని కరీంకుంట ఉండడంతో దాదాపు గా 60-70 ఎకరాల్లో వెంచర్ చేయడానికి ఇతర వ్యక్తులతో ఒప్పందం చేసుకున్నాడు. వెంచర్ చేయడ మే కాకుండా కరీంకుంటలో సుమారు 2 ఎకరాల వరకు కబ్జా చేసి మట్టితో నింపి చదును చేశారు. ప్రస్తుతం ఈ వెంచర్‌లో నిర్మాణాలు కూడా చేపడుతున్నారు.



**అధికారుల నిర్లక్ష్యం... ఉదాసీనత..కబ్జాదారులకు వరంలా మారింది. ప్రజలకు ఏ అవసరం వచ్చినా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిదిగా ఉన్న ఓ నాయకుడు ఏకంగా ఇరిగేషన్ శాఖకు చెందిన కుంటను కబ్జా చేయడం విడ్డూరంగా ఉంది. మరీ ముఖ్యంగా రైతుల సమస్యలను పరిష్కరించే బాధ్యతగల పదవిలో ఉన్న నాయకుడే దీనికి సూత్రధారి అని తెలిసి రైతులు, గ్రామస్తులు మండిపడుతున్నారు. అధికారులను లొంగదీసుకొని అసలు కుంట కబ్జాకు గురికాలేదని తప్పుడు నివేదికలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కింది. గతంలో ఓ సర్వేయర్ ఇచ్చిన తప్పుడు నివేదిక వల్ల కుంట పరిధిలోని ఆయకట్టు రైతులంతా నష్టపోయే దుస్థితి ఏర్పడింది. అయినా పట్టువదలని విక్రమార్కుడిలాగ రైతులు, గ్రామస్తులు అధికారులపై ఒత్తడి తీసుకురావడంతో మంగళవారం ఇరిగేషన్, రెవెన్యూ జాయింట్ సర్వే చేపట్టగా అసలు రహస్యం బయటపడిన ఘటన మెదక్ జిల్లా శివంపేట మండలం కొంతాన్‌పల్లిలో జరిగింది. దాదాపుగా ఎకరన్నర వరకు కుంట కబ్జాకు గురైందని నిర్ధారించారు. అయితే కుంట కబ్జాకు గురైందని స్పష్టమైనా ఇరిగేషన్ అధికారులు నోటీసులు ఇవ్వకుండా వేచిచూడడం వెనుక అంతర్యమేమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు.**

### *గత సర్వేయర్ తప్పుడు రిపోర్టు ?*

కొంతాన్‌పల్లి గ్రామంలోని కరీంకుంట కబ్జాకు గురైందని గత నాలుగు సంవత్సరాలుగా ఆయకట్టు రైతులు, మత్స్యకారులు కొందరు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయితే ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడంతో సర్వేయర్‌తో సర్వే చేయించారు. కానీ కబ్జాదారుల మామూళ్ళకు తలొగ్గి సదరు సర్వేయర్ కుంట కబ్జాకు గురికాలేదని తప్పుడు నివేదిక ఇవ్వడంతో కబ్జాదారులు రెచ్చిపోయారు. కుంట కబ్జాకు గురైందని రైతులు ఎంత విన్నవించినా ఇరిగేషన్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో యథేచ్ఛగా ప్లాట్లను అమ్ముకుంటున్నారని గ్రామస్తులు, రైతులు ఆరోపిస్తున్నారు.

### మామూళ్ళ మత్తులో ఇరిగేషన్ అధికారులు

కొంతాన్‌పల్లి గ్రామంలో కరీంకుంట కబ్జాకు గురైందని రైతులు ఫిర్యాదు చేసినా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాదారణ వ్యక్తులు గానీ, రైతులు గానీ కుంటల్లో, వాగుల్లో ట్రాక్టర్ మట్టి తీసినా ఆగమేఘాల మీద కేసులు నమోదు చేసి హంగామా సృష్టించే అధికారులు కరీంకుంట కబ్జాకు గురైన విషయం తెలిసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోక పోవడం వెనుక అసలు రహస్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. అధికారుల అండదండలతోనే కబ్జాదారులు రెచ్చిపోతున్నారని ఆరోపిస్తున్నారు.




### *జాయింట్ సర్వేలో తేటతెల్లం..*

శివంపేట్ మండపంలోని కొంతాన్ పల్లి గ్రామ కరీం కుంట అక్రమణకు గురి కాగా మంగళవారం ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. చాలా ఏండ్లుగా కరీంకుంటను ప్రైవేటు వెంచర్ నిర్వాహకులు కబ్జా చేశారని గ్రామస్తులు జిల్లా అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లగా అధికారుల స్పందించి సర్వే చేశారు. కరీం కుంట సుమారు ఎకరన్నర కబ్జాకు గురైందని హద్దులు గుర్తించడం జరిగిందని, క బ్జాకు పాల్పడిన వారికి త్వరలోనే నోటీసులు ఇస్తామని అధికారులు తెలిపారు. అయితే కుంట కబ్జాకు గురైందని స్పష్టమైనా సదరు కబ్జాదారులకు నోటీసులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారు.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయండి

- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాలలకు భూమి కేటాయింపులు చేయండి
- పాశమైలారం పరిధిలో కుంటలను కబ్జాల నుండి కాపాడండి
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు, ఆగష్టు 12 (సిరి న్యూస్) :** పటాన్ చెరు మండల పరిధిలోని భానూరు, నందిగామ, క్యాసారం గ్రామపంచాయతీలను సమగ్ర అభివృద్ధి కోసం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. ప్రధానంగా ప్రభుత్వం ఇటీవల పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలో ఇంద్రేశం, జిన్నారం కేంద్రాలుగా నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడంతో పాటు... వీటి పరిధి లోని గ్రామాలను డీ నోటిఫికేషన్ చేస్తూ గెజిట్ విడుదల చేసిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో పటాన్ చెరు మండల పరిషత్ పరిధిలోని మొత్తం 19 గ్రామపంచాయతీలలో భానూరు, నందిగామ, క్యాసారం గ్రామాలు మాత్రమే మండల పరిధిలో మిగిలి పోయాయని తెలిపారు. మిగిలిన గ్రామాలు ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీల పరిధిలోకి వెళ్ళాయని పేర్కొన్నారు. పైన పేర్కొన్న మూడు గ్రామాలు మరింత అభివృద్ధి, మెరుగైన పరిపాలన సౌలభ్యం కోసం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయాలని కోరారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు. గతంలో కోరిన విధంగా నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం కోసం పటాన్ చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలో గల సర్వే నంబర్ 69లో త్వరితగతిన భూమి కేటాయింపులు చేయాలని మరోమారు విజ్ఞప్తి చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించిన తరగతులు పటాన్ చెరు పట్టణంలోని డిగ్రీ కళాశాల భవనంలో ప్రారంభమయ్యాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు భవన నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడంతో భూమి కేటాయించిన వెంటనే పనులు ప్రారంభించవచ్చని పేర్కొన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామ పరిధిలో గల కొత్త కుంట, పాపాయిగూడ కుంట, గొల్ల వానికుంట, ఉబ్బాని కుంట, వడ్ల వానికుంట, ఆరోటోని కుంటల పరిధిలోని 39 ఎకరాల ఆరు గంటల భూమి పూర్తిగా ఆక్రమణలకు గురైందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కుంటలు ఆక్రమణలకు గురి కావడం మూలంగా వీటిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు స్థానిక పరిశ్రమలలో కూలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆరు కుంటల పరిధిలో ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా తీర్చిదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై ఇప్పటికే హైడ్రా కమిషనర్ తో పాటు, నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అధికారులకు సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య త్వరలోనే భూమి కేటాయింపులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాశమైలారం గ్రామ పరిధిలో కుంటల అక్రమలపై వెంటనే విచారణ చేపడతామని తెలిపారు.

# సమయానికి హాజరయ్యేలా బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలి

- ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- విధులకు హాజరు కాని డాక్టర్లపై కలెక్టర్ అసహనం



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 12 (సిరి న్యూస్) :** సదాశివపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల నాణ్యత, రోగులకు అందిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఉదయం సమయంలో ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కలెక్టర్ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రవేశించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. తనిఖీ సమయంలో ఉద్యోగుల హాజరు నమోదు రిజిస్టర్ పరిశీలించి, విధులకు హాజరు కాని కొంతమంది డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో సమయానికి హాజరయ్యేలా సూచనలు చేశారు. వైద్య సిబ్బంది సమయానికి హాజరయ్యేలా బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడిసిన్ రిజిస్టర్ను పరిశీలించిన కలెక్టర్ , రోగులకు ఇవ్వాల్సిన మందుల చీటీని డాక్టర్లు పద్ధతి ప్రకారం కాకుండా తెల్ల కాగితంపై రాసి ఇస్తున్నారని గుర్తించారు. అలా రాయడం పారదర్శకత కాదని స్టాండర్డ్ ప్రిస్క్రిప్షన్ ప్యాడ్లను ఉపయోగించాలని వైద్యులకు సూచించారు. మందుల సరఫరా, స్టాక్ వివరాలు స్పష్టంగా నమోదు చేసి ఉండాలని ఆదేశించారు. అవసరమైన మందులు నిల్వలో ఉన్నాయా, రోగులకు అందించే ఔషధాల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, ఆదేశించారు. ఆసుపత్రి లో పేషెంట్లకు అందిస్తున్న భోజన మెనూ, వంట నాణ్యత, పరిశుభ్రతను ప్రత్యక్షంగా పరిశీలించారు చేశారు. ఆహారం రుచి, నాణ్యతను పరిశీలించి, భోజనం సమయానికి అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పేషెంట్లతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. మందులు సమయానికి అందుతున్నాయా, డాక్టర్లు, నర్సులు సరైన సమయానికి అందుబాటులో ఉన్నారా, శుభ్రత, ఆహారం వంటి అంశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని, నిరంతర శుభ్రత పాటించాలని సూచించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రతి వైద్య సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడుతున్నందున, వారికీ అందిస్తున్న వైద్యసేవల నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చూడాలని వైద్యులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి ,మండల పరిషత్ అధికారిణి లక్ష్మి , మునిసిపల్ కమిషనర్ ఉమ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన కలిపించాలి

- సైబర్ నేరాల కట్టడిలో సైబర్ వారియర్స్ బాధ్యత కీలకం
- సైబర్ వారియర్స్ టీషర్ట్స్ అందజేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 12 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ వారియర్స్ తో నిర్వహించిన, సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సైబర్ వారియర్స్ కు టిషర్ట్ లను అందజేశారు. అనంతరం వివిధ పోలీస్ స్టేషన్ ల నుండి వచ్చిన సైబర్ వారియర్స్ తో మాట్లాడుతూ.. సైబర్ నేరాల కట్టడికి అవగాహన ఒక్కటే మార్గమని, సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి, సైబర్ వారియర్స్ కు వచ్చిన ఫోన్ కాల్స్ కు త్వరితగతిన స్పందించి, బాధితులకు కచ్చితత్వంతో కూడిన సమాచారం అందించాలని అన్నారు. సైబర్ వర్టికల్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లాను ముందు వారుసలో ఉంచడానికి కృషి చేయాలని సైబర్ వారియర్స్ కు సుచించారు. పోలీసు స్టేషన్ల వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డ్ లను అందించడం జరుగుతుందని ఎస్పీ గారు అన్నారు. ఈ సమీక్షలో డి4సి డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, డి4సి ఇన్స్పెక్టర్ రవి కుమార్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్. సైబర్ సెల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు

- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భద్రతా చర్యలు చేపట్టాం
- అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకి రాకూడదు
- జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- అత్యవసర పరిస్థితిలో కంట్రోల్ రూమ్ 08455 27655 ను సంప్రదించాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య
- జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య





**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 12 (సిరి న్యూస్) :** వాతావరణ శాఖ ప్రకటించిన మేరకు రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కి ప్రావీణ్య తెలిపారు. రానున్న 72 గంటల్లో తెలంగాణవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యజిల్లా ఎస్ పి పారితోష్ పంకజ్, అదనపుకలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి సంబంధిత కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రావిణ్య సమీక్ష నిర్వహించారు. గత 24 గంటల్లో జిల్లాలో 37.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 1375 చెరువులు ఉండగా వీటిలో 75 చెరువులు నీటిపారుదల శాఖ పర్యవేక్షణలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో లో లెవెల్ బ్రిడ్జిల్ 6 ఉన్నాయి, బ్రిడ్జిల వద్ద అధికారులు పర్యవేక్షణ ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాద హెచ్చరికలు తెలిపిన బోర్డులు ఏర్పాటు చేసినట్లు, ఈ మార్గంలో రాకపోకలు నిలిపివేసినట్లు కలెక్టర్ తెలిపారు. కాలినడకన వెళ్లే దారులలో గుర్తించి అవసరమైన చోట్ల ప్రమాద హెచ్చరికలు తెలియజేసేలా బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్లను మూసివేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 20 ఎన్ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు, 2 బోట్లు, లైఫ్ జాకెట్లు, అందుబాటులో ఉంచామని తెలిపారు. జిల్లాలోని అధికారులకు సిబ్బందికి సెలవులను రద్దు చేసినట్లు తెలిపారు. అధికారులు సిబ్బంది స్థానికంగా ఉండి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలను గుర్తించి లోతట్టు ప్రాంతాలలో నీరు వచ్చే అవకాశం ఉన్నచోట్ల ఇండ్లలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పునరావృతం కావడానికి వీల్లేదని అన్నారు. ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి ఇన్ఫ్లో, ఔట్ ఫ్లోపై పూర్తి అవగాహనతో ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులను, రెవిన్యూ ,పోలీస్ ఆదేశించారు. జిల్లాలో సహాయ చర్యల కోసం 20 ఇండియా ఆరు రెస్క్యూ టీం లను రెండు బోట్లను లైవ్ జాకెట్ల అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. నారాయణఖేడ్ పరిధిలోని 27 గ్రామాలకు చెందిన 20 మంది గర్భిణీ లను ఇండ్ల నుండి తీసుకొని వచ్చి ఏరియా ఆసుపత్రిలో అడ్మిషన్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితులలో తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దని పిల్లలు, వృద్ధులు ,మహిళలు అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు అత్యవసర సమయంలో 08455-27655 నంబర్ ద్వారా భారీ వర్షాలు వరదలకు సంబంధించి న తమ సమస్యలను కంట్రోల్ కు తెలియజేస్తే వెంటనే సంబంధిత శాఖ అధికారులకు తెలిపి సమస్య పరిష్కారమయ్యేలా చూడనట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జహీరాబాద్ డివిజన్లోని రాయపాడు జరా సంఘం మండలాలలో గల్లంతైన యువకుల గాలింపు చర్యలు వేగవంతం చేశారు మండలం యూసుఫ్ పేట గ్రామంలో పిట్టవా గు వద్ద గ్రామస్తులు హెచ్చరించినప్పటికీ లెక్కచేయకుండా వాగు దాటడానికి ప్రయత్నించిన మ్యాతరి శ్రీనివాస్ నీటి ప్రవాహంలో కొట్టుకపోగా అతని మృతదేహం ధర్మపురి గ్రామ పరిధిలో సుద్దవాగు వద్ద లభించింది. ఝరా సంఘం మండలం ,పొట్లపల్లి వద్ద నారింజ వాగు వద్ద నైవేద్యం సమర్పించడానికి వెళ్లి గల్లంతయిన గ్రామానికి చెందిన బోడ్ల భాస్కర్ ఆచూకీ కోసం గత రెండు రోజులుగా గాలిస్తున్నప్పటికీ అతని ఆచూకీ ఇంకా లభించలేదని అతని ఆచూకీ కోసం సహాయంతో గజ ఈతగాళ్ళు , ఎన్ ఎన్ డి ఆర్ ఎఫ్, బృందం సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపు చర్యలు ను జహీరాబాద్ ఆర్డిఓ రామ్ రెడ్డి జహీరాబాద్ డి.ఎస్.పి లో పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ ,రెవెన్యూ శాఖ పంచాయతీరాజ్ శాఖ, నీటిపారుదలశాఖ సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- జిల్లాలో ఆస్తినష్టం, ప్రాణనష్టం, పశుసంపద నష్టం జరగొద్దు
- రాబోవు 72 గంటల్లో భారీ వర్షాలు
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు రద్దు
- వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలి
- ఇబ్బందులు ఎదురైతే 9391942254 కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయండి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ కలెక్టరేట్ ఆగస్ట్ 12 (సిరి న్యూస్):** జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. రానున్న రోజుల్లో భారీ వర్షాల వల్ల వరదలు,ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం,చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్కు 9391942254 సమాచారం అందించాలాని తెలిపారు.అధిక వర్షాలపై మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లాఎస్పీ డివి శ్రీనివాస రావు తో కలిసి అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడరు. రానున్న 72 గంటల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిదన్నారు.ఈమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేసారన్నారు. అధిక వర్షాల వల్ల జిల్లాలో ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణనష్టం పశు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు.రాబోవు 13,14,15 మూడు రోజులు అధికారులకు సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు అందరు



అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో 11 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని లోలెవెల్ కాజ్ వేలు బ్రిడ్జిలు వరద ప్రవాహ తాకిడితో ఉన్నట్లయితే రవాణా పునరుద్ధరించడంలో భాగంగా సంబంధిత శాఖ అధికారులు డైవర్షన్ కల్పించాలన్నారు.ఆ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వాటిలో దూప్ సింగ్ తండా పంచాయతీ సెక్రెటరీ, అదే ప్రాంతంలో అందుబాటులో ఉండాలని డిపిఓను ఆదేశించారు. పంచాయతీ, రెవిన్యూ,పోలీస్ శాఖల సమన్వయం చాలా అవసరం అన్నారు. ముఖ్యంగా జిల్లాలో పురాతన ఇండ్లలో నివసించే వారిని గుర్తించి ఆ ప్రాంతాల వారిని వేరే ప్రాంతానికి తరలించాలన్నారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో పురాతన కోళ్ల ఫారాలు, గోడలు కూలిపోయే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగు నీరు, ఎలక్ట్రిసిటీ అంశాలపై సమస్యలను తక్షణం పునరుద్ధరించాలని చెప్పారు. చెరువుల్లో ఈతలకు ఎవరు వెళ్లకుండా చూడాలన్నారు. విద్యాశాఖ తరపున పురాతన పాఠశాలలో పడిపోయే ప్రమాదం ఉన్నవాటిపై విద్యార్థులను రక్షించే క్రమంలో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.. వాతావరణ ప్రతికూల పరిస్థితులకు అనుగుణంగా అవసరమైతే ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ప్రకటించుకునే అవకాశం ఉందన్నారు.వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఫీవర్ సర్వే పటిష్టంగా నిర్వహించాలని వర్షాలు తగ్గిన అనంతరం డెంగ్యూ మలేరియా టెస్టులు అధిక మొత్తంలో చేసి ఆరోగ్య పరిరక్షణపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జడ్పీసీఈఓ ఎల్లయ్య, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్రారెడ్డి,ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# కార్డెన్ సెర్చ్

- **అనుమానితుల సమాచారం అందించాలి**
- **సరైన పత్రాలు లేని 134 మోటర్ సైకిల్స్**
- **13 ఆటోలు, 2 కార్లు, 1 ట్రాలి వెహికల్ సీజ్**
- **మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్**

**మెదక్ కలెక్టరేట్ ఆగష్టు 12 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు మెదక్ పట్టణంలోని పిల్లికోటల్ లో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మంగళవారం తెల్లవారు జామున తమ సిబ్బందితో కలిసి కార్డెన్ సర్చ్ నిర్వహించామని మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా కమ్యూనిటి కాంటాక్టు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కాలనీల్లో ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. కొత్తగా ఇండ్లకు వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్నాకే ఇవ్వాలని సూచించారు. ఇందులో భాగంగా ఇద్దరు సీఐలు, ఎనిమిది మంది యస్ఐలు, 97 మంది కానిస్టేబుల్ లు మొత్తం108 మంది పోలీస్ సిబ్బందితో కలిసి దాదాపు 500 డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో సోదాలు నిర్వహించగా సరియైన పత్రాలు లేని మొత్తం 150 వాహనాలు పట్టుబడ్డాయాన్నారు. వీటిలో 134 ద్విచక్ర వాహనాలు 13 త్రీ చక్ర వాహనాలు,2 కార్లు,1 ట్రాలి వెహికల్ ను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిదంగా అక్కడ ఉన్న ప్రజలకు సైబర్ క్రైమ్స్ పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.డిజిటల్ అరెస్ట్, apk ఫైల్స్ వంటి వాటితో అప్రమత్తతో వ్యవరించాలని ఆశ పడి యువత మోసం పోవద్దన్నారు. నేర రహిత పట్టణంగా తీర్చిదిద్దడంతోపాటు ప్రజలకు శాంతిభద్రతలు కల్పించాలనే ఉద్దేశంతోనే గంజాయి తదితర మాదకద్రవ్యాలను నిలువరించడం కోసం కృషీ చేస్తున్నామని తెలిపారు. ఎక్కడైన మాదక ద్రవ్యలు సేవిస్తున్నట్లు,విక్రయించినట్లు, కానీ రవాణా చేస్తున్నట్లు కానీ తెలిస్తే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా,నేర నియంత్రణకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, రూరల్ సిఐ రామకృష్ణ,8మంది ఎసైలు, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు సౌర వెలుగులు

- **సౌర విద్యుత్ ఏర్పాటుకు నివేదికలు రూపొందించాలి**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ కలెక్టరేట్ ఆగష్టు 12 (సిరి న్యూస్):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలో సౌర విద్యుత్ ఏర్పాటుకు 3 రోజులలో నివేదిక రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్,జడ్పీ సీఈఓ ఎల్లయ్య,ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూప్రాన్ జయచంద్ర రెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి,డిఎంరెడ్ కో రవీందర్ చౌహన్,జిల్లా అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు, వసతి గృహాలు, అన్ని యాజమాన్యాల గురుకులాలలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ఈ మేరకు ప్లాంట్ ఏర్పాటుకు కావలసిన వైశాల్యం, నెలకు విద్యుత్ వినియోగం వంటి వివరాలను నిర్ణీత నమూనాలో పూరించి 3 రోజులలోగా నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.అదే విధంగా కార్యాలయాలలో కాళీ స్థలాల వివరాలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 300 మీటర్ల జాతీయ జెండాతో
# తీరంగా యాత్ర






**నార్సింగి, ఆగస్టు 12 (సిరి న్యూస్) :** భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటి చెప్పే విధంగా భారతీయులంతా తిరంగా యాత్రలో పాల్గొనాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు మండల కేంద్రంలో బిజెపి పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ 300 మీటర్ల మువ్వెన్నెల జెండా పట్టుకున్న ప్రభుత్వ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపిస్తూ, నినాదాలు చేస్తూ పట్టణ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. మూడు రంగుల భారీ జెండాతో పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు, పట్టణ వాసులు, నాయకులతో ర్యాలీ ఎంతో ఆకర్షణగా నిలిచింది. ర్యాలీ లో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్, శంకర్ మాట్లాడుతూ తిరంగా యాత్రలో కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు ర్యాలీలో పాల్గొనాలని, భారత దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతీయుల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు లింగా రెడ్డి, దుబ్బాక అసెంబ్లీ కో కన్వీనర్ గోవింద్, బీజేపీ మండల అధ్యక్షుడు శిర్న చంద్ర శేఖర్, పట్టణ అధ్యక్షుడు నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, శ్రీనివాస్, కిసాన్ మోర్చా హరిబాబు, రమేష్, మండల ఉపాధ్యక్షులు రాకేష్ ప్రశాంత్, నర్సింలు, కోశాధికారి గురు పాదం, నరేష్, రమేష్, స్వామి, లక్ష్మణ్, దుర్గేష్, స్వామి గౌడ్, రాములు, ఆంజనేయులు, శంకర్, వేణు పాల్గొన్నారు.

# నీలం మధు ముదిరాజుకు సన్మానం



**మనోహరాబాద్, ఆగస్ట్ 12 (సిరి న్యూస్) :** తెలంగాణ ముదిరాజ్ ప్రజా సమితి రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజును మండలంలోని కాల్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కరాటే మల్లేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు వీరబోయిన నరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గంట సత్యానారాయణ ముదిరాజ్, సభ్యులు ఉట్ల శ్రీశైలం ముదిరాజ్, నత్తి బాలరాజు ముదిరాజ్ తో పాటు పలువురు సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. మంగళవారం మేడ్చల్ లోని కండ్లకోయ లో నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ ముదిరాజ్ ప్రజా సమితి ఆవిర్భావ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు కాళ్ళకల్ ముదిరాజులు తరలివెల్లి ప్రత్యేకంగా నీలం మధును సన్మానించారు.

# ఇందిరమ్మ ఇండ్లు పరిశీలన



**చేగుంట ఆగస్టు 12 (సిరి న్యూస్) :** చేగుంట మండల్ చందాయిపేట గ్రామం లో నిర్మిస్తున్న 30 ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించిన, చేగుంట ఎంపీడీవో చిన్నారెడ్డి , ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల తర్వాత, ప్రతి పేదవాడి స్వంత ఇంటి కళ నెరవేరుతున్న సందర్భంగా సంతొషం వ్యక్తం చేస్తూ త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని అన్నారు, అనంతరం లబ్దిదారులు ఎంపీడీవో ను చిన్నారెడ్డిని మాకు ఇసుక లేక చాలా ఇబ్బంది అవుతుందని త్వరగా వచ్చేటట్లు చూడండి అని అనడంతో ,ఎంపీడీఓ చిన్న రెడ్డి లబ్దిదారులతో మాట్లాడుతూ, మీకు అల్ది వాగు నుండి ఉసెకే త్వరలోనే పంపించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కృష్ణ. మొజాంబిల్.శోభన్, విజయ్, ఎల్లమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గుణాత్మక విద్య అందించడం కోసమే టీఎల్ఎం మేళా





• మండల విద్యాధికారి సీతారాం

**వెల్దుర్తి ఆగస్టు 12 (సిరిన్యూస్) :** వెల్దుర్తి మండల కేంద్రంలో మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో బోధన అభ్యసన సామాగ్రి మేళాను నిర్వహించారు.విద్యార్థులు తయారుచేసిన స్టాళ్లను ప్రదర్శించారు. మండల విద్యాధికారి సీతారాం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మేళా ప్రదర్శన యొక్క ప్రధాన లక్ష్యాలు. ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధనకు అవసరమైన సామాగ్రిని వినియోగిస్తూ బోధన చేయాలని,,బోధన అభ్యాసన సామాగ్రిని నిత్యం తయారు చేసుకోవాలని సూచించారు.అమూర్త భావనపై అవగాహనకు అవసరమైన సామాగ్రిని తయారు చేసుకుని వినియోగించాలని,, విద్యార్థుల స్వీయ అభ్యాసనకు అవకాశం పెంచడం,తరగతి సామర్థ్యాలకు అనుగుణంగా అభ్యసన సామాగ్రిని ప్రదర్శించడంతో తరగతి గదిని ఆకర్షియంగా తయారు చేయవచ్చునని తెలిపారు ఈ మేళా కార్యక్రమంలో మండలం లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల నుండి టిఎల్ఎం తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎ, యాదగిరి, రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య, మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులు అరెస్టు

**మనోహరాబాద్, ఆగస్టు 12 (సిరి న్యూస్):** బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో ఉన్న పెద్దమ్మ గుడి కూల్చివేతకు నిరసనగా విహెచ్ పి, బజరంగ్ దళ్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం మనోహరాబాద్ నుండి బిజెపి నాయకులు తరలి వెళ్లడానికి సిద్ధమయ్యారు. ఇది తెలుసుకున్న ఎస్ఐ సుభాష్ గౌడ్ తో పాటు పోలీసులు వారిని ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి కరాటే మల్లేష్ ముదిరాజ్, నాయకులు నరేందర్ చారి, అజయ్, కొత్తూరి మహేష్, నాగు, కృష్ణ తదితరులు ఉన్నారు.




# మహిళా పోలీస్ రిసెప్షన్‌కు సత్కారం



**మనోహరాబాద్, ఆగస్టు 12 (సిరి న్యూస్) :** విధుల పట్ల అంకితభావంతో పని చేస్తున్న మహిళ పోలీస్ రిసెప్షన్ తస్లీమా సేవలను గుర్తించి తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మంగళవారం ఘనంగా సత్కరించారు. మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ తస్లీమా రిసెప్షన్ విధులు నిర్వర్తిస్తూ వెర్టికల్ ను శ్రద్ధగా, క్రమబద్ధంగా సైబర్ క్రైమ్ జీరో ఇండియన్ సాధించారని ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు. మంగళవారం డిఎస్పీ కార్యాలయంలో క్రైమ్ మీటింగ్లో తమ విధుల్లో ప్రతిభను చూపిన ఉద్యోగులను సత్కరించారని ఇందులో భాగంగా మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న తస్లీమాను డిఎస్పి సత్కరించారన్నారు. సిబ్బంది అందరూ తమ విధుల్లో మరింత కృషిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డి.ఎస్.పి ఆకాంక్షించారని ఎస్సై వివరించారు.

# రైల్వేస్టేషన్, బస్టాండ్ ప్రాంతాలలో పోలీసుల తనిఖీలు





**మనోహరాబాద్, ఆగస్టు 12 (సిరి న్యూస్) :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన మనోహరాబాద్ లో ఉన్న రైల్వే స్టేషన్ , స్టేషన్ పరిసర ప్రాంతాలలో మంగళవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై సుభాష్ గౌడ్ మాట్లాడుతూ బాంబు డిస్పోసల్, డాగ్స్ కార్డు తో పాటు స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు రైల్వే స్టేషన్ తోపాటు వాటి పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించామన్నారు. ప్రయాణికులకు, ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని భద్రతపై అవగాహన కల్పించామన్నారు. అలాగే బస్టాండు, ప్రధాన రద్దీ ప్రాంతాలలో తనిఖీలు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలను నిరంతరంగా కొనసాగిస్తామన్నారు. ప్రజల సహకారమే భద్రతా వ్యవస్థ బలోపేతానికి మూలాధారమని ఆయన తెలిపారు. ఎక్కడైనా అనుమానస్పద వస్తువులు, అనుమానంగా సంచరించే వ్యక్తులను గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. శాంతి భద్రత, ప్రజల భద్రత పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

# మెదక్ బాంబు స్క్వాడ్ ప్రత్యేక తనిఖీలు



**నార్సింగి, ఆగస్టు 12 (సిరి న్యూస్) :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల శాంతి భద్రత ఏర్పాట్లలో భాగంగా మండల కేంద్రంలో మెదక్ బాంబు స్క్వాడ్ ప్రత్యేక టీమ్ పోలీసుల ప్రత్యేక శునకాల తో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తో పాటు జాతీయ రహదారి 44 పై నిలిపిన వాహనాల తో పాటు బస్ స్టాప్, పరిసర ప్రాంతాల దుకాణ సముదాయాలను తనిఖీ చేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సురక్షితమైన సంతోషకర వాతావరణంలో ప్రజలు వేడుకలు జరుపు కోవడానికి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని స్క్వాడ్ సిబ్బంది తెలిపారు. శాంతి పరిరక్షణ కోసం ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అనుమానాస్పద వస్తువులు, వాహనాలు, వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని స్థానిక ఎస్ఐ బీమరి సృజన ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

# టీబీ నిర్మూలనకు ప్రత్యేక చొరవ చూపాలి



- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఆరోగ్య వైద్య అధికారి

**నార్సింగి, ఆగస్టు 12 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ నవ్యశ్రీ తో పాటు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి రికార్డులను, వైద్యం కోసం వచ్చే అవుట్ పేషెంట్ రికార్డులను, ల్యాబ్ రికార్డులను, టీబీ ప్రోగ్రాం ను పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగేలా సిబ్బంది చొరవ చూపాలన్నారు. బాధలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రేమతో ఉత్తమంగా సేవలు అందించాలన్నారు. టీబీ నిర్మూలనకు సూచనల మేరకు సిబ్బంది ప్రత్యేక కృషి, చొరవ చూపాలని సూచించారు. ఆరోగ్య కేంద్ర సిబ్బంది పని తీరు, పరిశుభ్రత పై ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీ రాం సంతృప్తిని వ్యక్తం చేశారు. తనిఖీ సమయంలో ఆసుపత్రిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రవి కుమార్, డాక్టర్ వైశాలి, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

# అక్రమ అరెస్టులు సరికాదు

- బీజేపీ మండల అధ్యక్షుడు పడిగదాసు




**వెల్దుర్తి ఆగస్టు 12 (సిరి న్యూస్) :** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి కూల్చివేతకు నిరసనగా తలపెట్టిన "చలో హైదరాబాద్" సందర్భంగా ' వెల్దుర్తి మండలం లోని బిజెపి నాయకులను మంగళవారం రోజు పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు దాసు మాట్లాడుతూ పెద్దమ్మ గుడి సందర్శనకు వెళ్లకుండా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని అన్నారు. పెద్దమ్మ గుడిని కూల్చి వేయడం అమానుషమని పేర్కొన్నారు. అరెస్టులతో హిందువులను కట్టడి చేయలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, మండల అధ్యక్షుడు పడిగ దాసు, మండల ఉపాధ్యక్షుడు కుస్తీ బాలకిషన్, నాగరాజు, నరేష్, తదితరులున్నారు.

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

**పెద్దశంకరంపేట ఆగస్ట్ 12 (సిరి న్యూస్) :** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ వద్ద పెద్దమ్మ గుడి కూల్చివేతను నిరసిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఆలయం వద్ద కుంకుమార్చన కార్యక్రమానికి పిలుపు ఇవ్వడంతో మంగళవారం పేట నుండి బిజెపి నాయకులు తరలి వెళ్తుండడంతో పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. హైదరాబాద్ తరలి వెళ్తున్న మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. బిజెపి మండల పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్.. మండల బిజెపి నాయకులు సుధాకర్ అనిల్. కృష్ణ తదితర బిజెపి నాయకులు పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు..




# విద్యార్థిగా మారిన జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్




**చేగుంట (సిరి న్యూస్) :** చేగుంట మండలంలోని చందాయి పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు తరగతి గదిలో ఉపాధ్యాయులు చెబుతున్న పాఠాన్ని విద్యార్థులు కలిసి, విద్యార్థిగా మారి, పాఠాన్ని శ్రద్ధగా విన్నారు, వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ టీచింగ్ డైరీ రాయాలని, విద్యార్థులకు ఇంగ్లీషులో,తెలుగులో వ్రాయడం చదవడం నేర్పించాలని , పీఎం శ్రీ నిధులను సక్రమంగా వినియోగించాలని, అనంతరం ఉపాధ్యాయ బోధన తీరును స్వయంగా విద్యార్థిగా మారి పరిశీలించారు. పాఠశాలలో ఉన్న లైబ్రరీని గ్రామస్తులు కూడా ఉపయోగించుకునే విధంగా చూడాలని, విద్యార్థుల తల్లిదండ్రులను, తల్లిదండ్రుల మీటింగ్ కు హాజరై విధంగా గ్రామస్తులు చూడాలని వారు అన్నారు. వృధాగా ఉన్న ఎస్సి హాస్టల్, పాత ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పబ్బ నగేష్ గుప్తా, శోభన్, మజామిల్, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అమర్ శేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్, రవీందర్, ఉపాధ్యాయులు విఠల్ రెడ్డి, వరాల నర్సింలు, శంకర్, యాదగిరి, సలీం, వీణ, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# పేదోని గూడుకు జరిమానాల బహుమానం

- బ్రతిమిలాడిన విడిచిపెట్టని వైనం
- ఇందిరమ్మ ఇంటికి ఇసుక గండం




తెలంగాణ ప్రభుత్వము
ఇందిరమ్మ ఇండ్లు
మంజూరు పత్రం

**వెల్దుర్తి ఆగస్టు 12 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం నెల్లూరు గ్రామం చిన్న శంకరంపేట మండలం ధర్పల్లి గ్రామాల మధ్యలో గల హల్దీ వాగు నుండి చిన్న శంకరంపేట మండలం భగీర్తి పల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు మాయ కాల నవనీత భర్త సిద్ధిరాములు ఇంటి నిర్మాణం కోసం ట్రాక్టర్లో ఇసుక తరలిస్తుండగా, నెల్లూరు వైపు నుండి వెళ్లిన వెల్దుర్తి పోలీసులు ఈ ఆగస్టు 7న ట్రాక్టర్ ను పట్టుకొని వెల్దుర్తి తహసిల్దార్ కు అప్పగించారు. రూ. 50 వేల జరిమానా చెల్లిస్తేనే ట్రాక్టర్ విడిచిపెడతానని చెప్పడము బాధితుడు బతిమిలాడడం వల్ల చివరికి రూ .20,000 రూపాయల డిడి, చెల్లించాలని చెప్పగా బాధితుడు సిద్ధిరాములు ధర్పల్లి మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి వద్దకు వెళ్లి తన గోడు విన్నవించడం జరిగింది. దీంతో రాజశేఖర్ రెడ్డి వెల్దుర్తి తహసిల్దార్ బాల లక్ష్మి తో మాట్లాడి పేదవాడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసమే ఇసుకను తీసుకెళ్తున్నాడని, అందుకు రూ. 5000 డిడి చెల్లించి తీసుకొస్తామని, ట్రాక్టర్ ను విడిచిపెట్టాలని చెప్పి అతను వెళ్లిపోయారు. రూ. 5వేల డిడి కట్టి డిడి పత్రాలతో పాటు మంగళవారం నాడు రాజశేఖర్ రెడ్డి, బాధితుడు బాగిర్తి పల్లి గ్రామానికి చెందిన సిద్ధిరాములు తో కలసి వెల్దుర్తి తాసిల్దార్ కార్యాలయానికి వచ్చారు. డిడి తాహాసిల్దార్ బాల లక్ష్మికి ఇవ్వగా 5,000 డిడిని ఎట్టి పరిస్థితిలో తీసుకోను అని 20,000 రూపాయల డిడి కట్టవలసిందే అని తాహాసిల్దార్ బాల లక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాక్టర్ను చిన్న శంకరంపేట మండల పరిధిలోని ధర్పల్లి గ్రామ శివారులో గల వాగులో వెల్దుర్తి పోలీసులు పట్టుకున్నారని, వెల్దుర్తి మండలం లో పట్టుకోలేదని, అయినా పట్టుకున్న ట్రాక్టర్లు చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్లో అప్పగించాలని, అలా కాకుండా వెల్దుర్తి తహసిల్దార్ కి ఎందుకు అప్పగించారన్నారు. ఇంద్రమ్మ ఇంటి నిర్మాణం కోసం తీసుకెళ్తున్న ఇసుకను పట్టుకొని ఇంటి నిర్మాణం జరగకుండా అధికారులే అడ్డుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు, తూప్రాన్ ఆర్డీవో కు ఫిర్యాదు చేస్తామని వెల్దుర్తి తాహాసిల్దార్ అడ్డగోలుగా జరిమానాలు విధించడం భావ్యం కాదని రాజశేఖర్ రెడ్డి, బాధితుడు సిద్ధిరాములు ఆవేదన వ్యక్తం చేశారు.



# గ్రామపంచాయతీ నిర్లక్ష్యం..

- నిలిచిపోయిన రెండు నెలల వేతనాలు





**కొల్చారం ఆగస్టు 12 (సిరి న్యూస్) :** మండల కేంద్రమైన కొల్చారంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అంజయ్య నిర్లక్ష్యం వల్ల ఫిబ్రవరి మార్చి నెలలకు సంబంధించిన వేతనం నిలిచిపోయింది గ్రామంలో మొత్తం పారిశుద్ధ్య కార్మికులు నేటి సరఫరా గ్రామ లైటింగ్ లో పనిచేసే వారు మొత్తం 11 మంది ఉండగా ఈ సార్ నిర్లక్ష్యం వల్ల ఫిబ్రవరి మార్చ్ నెలలకు సంబంధించిన మొత్తం 2,9,000 నిలిచిపోయాయి సకాలంలో పని చేయకపోవడం వేతనాలకు సంబంధించిన విషయం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో అమౌంట్ ఫ్రీజు చేసినట్లు సమాచారం చాలీచాలని జీరాలతో కాలం వెళ్లదీస్తున్న అసంఘటిత కార్మికులు పట్ల గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కార్మికులతో పాటు గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు సదరు గ్రామ కార్యదర్శి సీనియర్ సెకండరీ కావడంతో తాను ఏమి చేసినా చెల్లుతుందని విర్రవీగుతున్నారని ప్రజలు అనుకుంటున్నారు గ్రామానికి సంబంధించిన సమస్య ఏదైనా సరే పని కావాలంటే డబ్బులు కావాల్సిందే ఇంటి నిర్మాణానికి అనుమతి కళ్యాణ లక్ష్మికి మరనద్రోపత్రం పుట్టిన తేదీ ధృవపత్రం కావాలన్నా ప్రతి దానికి ఒక రేట్ నిర్ణయించేశారు దాని ప్రకారం అందరూ డబ్బులు ఇవ్వాల్సిందే ఇలాంటి ఘటనలు ఎన్నో చేసిన అధికార సహకారం చాలానే ఉంది సార్ కు మండల హెడ్ క్వార్టర్లో ప్రత్యేక అధికారి తహసిల్దార్ ఎంపీడీవో ఏపీవో దీనికి తోడు ఉన్నత అధికారులు ఎప్పటికీ పర్యవేక్షిస్తూనే ఉంటారు కొన్ని గ్రామాలలో సకాలంలో వేతనాలు రాకపోతే గ్రామ కార్యదర్శులు తమ సొంత డబ్బులు పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చి వారికి సంబంధించిన ఫండ్ వచ్చిన తర్వాత తీసుకున్న వారు చాలామంది ఉన్నారు ఈ విషయంపై గ్రామ కార్యదర్శి వివరణ కోరగా కంప్యూటర్ ఆపరేటర్ నెగ్లెట్ చేశారని సదరు సార్ అంటున్నారు ఎవరు తప్పు చేసిన గ్రామ కార్యదర్శి బాధ్యత వాయించాల్సి ఉంటుంది పారిశుద్ధ కార్మికుల వేతనాలు ఇవ్వకపోవడంతో 11 కుటుంబాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి ఇప్పటికైనా రెండు నెలల వేతనం త్వరగా ఇప్పించాలని పారిశుధ్య కార్మికులు కోరుకుంటున్నారు పంచాయతీ కార్యదర్శి పై నిర్లక్ష్యం పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలతో పాటు పారిశుద్ధ్య కార్మికులు కోరుకుంటున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిబంధనలు సక్రమంగా రావాలని పెట్టడంతో వారంలో మూడు నాలుగు సార్లు మాత్రమే వచ్చి టైం పాస్ చేస్తున్నారు గ్రామ కార్యదర్శి అంజయ్య వివరణ కోసం ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాలేదు

# జ్యోతిలింగేశ్వర ఆలయంలో సంకట చవితి వేడుకలు



**పెద్ద శంకరంపేట ఆగస్టు 12 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని ద్వాదశ జ్యోతిర్లింగాలగుడి వద్ద సంకటహర చతుర్థి పూజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.. వేద పండితులు కృష్ణ శర్మ బృందం ఆధ్వర్యంలో వేద పండితుల. వేదమంత్రోచ్చరణల మధ్య లోక కళ్యాణార్థం శాస్త్ర యుక్తంగా అభిషేకం యజ్ఞం విశేష పూజలు నిర్వహించారు.. గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ మంట పారాధన, వాస్తు మంట పారాధన, సర్వతోభద్రమంట పారాధన, స్వామి వారికి సహస్ర నామాలతో పుష్పా ర్చన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.. ఆలయ కమిటీ బాధ్యులు కొత్త ప్రభు, దంపతులు. ఆర్యవైశ్య సం ఘం సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# అప్పుల బాధ భరించలేక యువకుడి మృతి



**చిన్నశంకరంపేట ఆగష్టు 12 (సిరి న్యూస్) :** అప్పుల బాధ భరించలేక ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు. చిన్న శంకరంపేట మండలం బంటుకుంట తండాకి చెందిన బానోత్ సురేష్ (30) అప్పుల బాధకు తాళలేక ఈనెల రెండో తేదీన పురుగుల మందు తాగినట్టు తెలిపారు. వీరిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. అతడికి ముగ్గురు సంతానం కలరు. మృతుని తల్లి బుజ్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ. నారాయణ గౌడ్ తెలిపారు.

# ప్రమాదకరంగా ట్రాన్స్ ఫార్మర్

- పొంచి ఉన్న ప్రమాదం
- ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరు
- నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి



**చేగుంట ఆగస్టు 12 (సిరి న్యూస్) :** చేగుంట మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, ప్రమాదకరంగా మారాయి, చిన్న చిన్న సమస్యలు ఏర్పడినప్పుడు, వాటి నుంచి వచ్చే మీరుగులతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు, చందాయిపెట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల 20 మీటర్ల దూరంలో కంచె లేకుండా 100 హెచ్ పి, రెండు ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేశారు. పాఠశాలకు వెళ్లే దారిలో చేతికందే ఎత్తులో కంచలేని విద్యుత్ ట్రాన్స్ఫరం ఏర్పాటు చేశారు, దీని పక్కనుంచే విద్యార్థులు పాఠశాల నుండి ఇంటికి, ఇంటి నుండి పాఠశాలకు వెళుతుంటారు, దాని చుట్టు కంచె ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులు దృష్టికి, ఎన్ని సార్లు తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే ప్రమాదం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# సోషల్ మీడియా చాట్‌తో చెలరేగిన వివాదం

- మాజీ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ నాయకుల దాడికి యత్నం
- వాట్సప్ గ్రూపులలో బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల వ్యక్తిగత దూషణలు



**పెద్దశంకరంపేట, ఆగస్టు 12 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేటలో బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం సాయంత్రం ఒక సారిగా దాడికి యత్నించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి పెద్ద శంకరంపేటలోని వాట్సప్ గ్రూపులలో వచ్చిన సోషల్ మీడియాలలో వచ్చిన కథనాలపై మంగళవారం పెద్ద శంకరంపేటలోని పలు వాట్సప్ గ్రూపులలో బి ఆర్ ఎస్. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలు చేసుకున్నారు. ఈ క్రమంలో పెద్ద శంకరంపేటలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఇంటి ముందు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆందోళనకు దిగారు. అదే సమయంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ తో కలిసి జంగం శ్రీనివాస్ ఇంటికి రావడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే వాహనంపై దాడికి యత్నంచారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలను అక్కడి నుండి చెదరగొట్టడంతో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వాహనం వెనక్కు వెళ్లిపోయింది. అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి అక్కడికి చేరుకొని ఇరువర్గాలను పోలీస్ స్టేషన్కు తరలించారు.

**వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ లపై కఠిన చర్యలు అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి**

సోషల్ మీడియాలలో వాట్సప్ గ్రూపులలో ఎవరైనా వ్యక్తిగత దూషణలకు పాల్పడితే ఆ గ్రూపు అడ్మిన్పై కఠిన చర్యలు తప్పవని అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి హెచ్చరించారు. గ్రూపులలో వ్యక్తిగత దూషణలు పోస్టులు వస్తే గ్రూప్ అడ్మిన్ వెంటనే వాటిని తొలగించాలని సూచించారు. ఎవరైనా ఫిర్యాదులు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆమె వివరించారు. ఎవరైనా వ్యక్తిగత దూషణ చేసుకోవాలనుకుంటే వారి పర్సనల్ నంబర్లు చేసుకోవాలని ఇలా గ్రూపులో పెట్టి గ్రూపులో ఉన్న వాళ్ళందరికీ ఇబ్బంది కలిగించవద్దని సీఐ సూచించారు ఈరు వర్గాలు రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మంచి చేసి మచ్చగా చేసుకోవాలి కానీ ఇలా గొడవలు పెట్టుకుంటే పోలీసులు చెప్పేదిత్య చర్యలు గైకొంటారని ఆమె పేర్కొన్నారు..

# పాఠశాలకు సౌండ్ బాక్స్ వితరణ



**చేగుంట ఆగస్ట్ 12 (సిరి న్యూస్) :** చేగుంట మండలంలోని పెద్ద శివనూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సాంస్కృతిక, కార్యక్రమాలను, పాఠశాల అసెంబ్లీ, స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవాల, ప్రభాత భేరి నిర్వహించడానికి, అభ్యాసనా సామర్థ్యాల అభివృద్ధికి 5000/-రూపాయల విలువైన సౌండ్ బాక్స్ ను జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఏ ఎస్ ఓ చరణ్, చేతుల మీదుగా పాఠశాలకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కంటే ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అధికంగా నమోదు జరిగిందంటే దానికి కారణం ఈ పాఠశాల ఉపాధ్యాయుల అద్భుత పనితీరు అని, గతంలో ఇచ్చిన జ్ఞానంతో ఆనందం వర్క్ బుక్స్ ను చాలా బాగా ఉపయోగించి పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరిచినందుకు అభినందనలు తెల్పడం జరిగింది. భవిష్యత్తులో కూడా మా ఫౌండేషన్ కార్యక్రమాలను మీ పాఠశాలలో ఇలాగే కొనసాగిస్తామని తెలుపడం జరిగింది. ఏ ఎస్ ఓ,చరణ్,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే, భవిష్యత్తులో మీరు గొప్ప టీచర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలుగా మారాలంటే విద్య వల్లనే సాధ్యమని తెలుపడం జరిగినది.. పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ బృంద సభ్యులను సన్మానించి ధన్యవాదాలు తెలపడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఏఎస్ ఓ చరణ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు సంతోషి పాల్గొనడం జరిగింది.

# భారీ వర్షానికి కూలిన ఇల్లు



**చిన్న శంకరంపేట ఆగష్టు 12 (సిరి న్యూస్) :** మండలంలోని కొర్విపల్లి గ్రామానికి చెందిన లస్మగళ్ల పోచయ్య యొక్క నివాస గృహం గత మూడు నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ఇల్లు కూలిపోగా ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని భాధితుడు తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమకు నష్టపరిహారం ఇప్పించాలని భాదితులు కోరుతున్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో ఆకస్మికంగా తనిఖీలు




**రామాయంపేట ఆగస్టు 12 (సిరి న్యూస్) :** ఈనెల 15న జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడానికి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం నాడు మెదక్ జిల్లా రామాయంపేట బస్టాండ్ ప్రాంగణంలో మరియు అక్కన్నపేట రైల్వే స్టేషన్ ప్రాంగణంలో డాగ్ స్క్వాడ్ బాంబు స్క్వాడ్ బృందాలు హెడ్ కానిస్టేబుల్ రవీందర్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలో భాగంగా మత్తు పదార్థాల రవాణాను గుర్తించడానికి, ప్రజలలో భద్రత భావాన్ని పెంపొందించడం కోసం ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికుల వద్ద ఉన్న లగేజ్ బ్యాగులు కార్గో సెంటర్ లో వున్న లగేజ్ లతో పాటు ప్రయాణ ప్రాంగణంలో బాంబు స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ లతో కలిసి అణువణువు గాలింపు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ పోలీసులు సిబ్బంది ఆర్టీసీ కంట్రోలర్ ప్రసాద్,బాంబు స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోధన అభ్యసనను మెరుగుపర్చుకోవాలి

- బోధన అభ్యసన సామాగ్రి మేళాను సందర్శించిన డీఈవో రాధాకిషన్



**పెద్దశంకరంపేట ఆగస్టు 12 (సిరి న్యూస్):** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన బోధన అభ్యసన సామాగ్రి మేళాను మెదక్ జిల్లా డీఈవో రాధా కిషన్ సందర్శించాడు.. మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు టిఎల్ఎం మేళాలో చక్కటి బోధన అభ్యసన సామాగ్రిని ప్రదర్శించారని ఈ మేళాకు సహకరించిన వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు డిఈఓ రాధా కిషన్ అభినందించారు.. ప్రతి ఉపాధ్యాయుడు వారు తయారుచేసిన టి ఎల్ ఏం తో పాటు ఇతర ఉపాధ్యాయులు తయారుచేసిన టిఎల్ఎం ను చూసి బోధన అభ్యసనను మెరుగుపరుచుకోవాలని అన్నారు. మండల స్థాయిలో ఉత్తమ టిఎల్ఎంలను త్వరలో జరుగు జిల్లా స్థాయి మేళాలో ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి వెంకటేశం.. బొడ్ల శ్రీనివాస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, విట్టల్ ,వివిధ సంఘాల బాధ్యులు ఉపాధ్యాయులు ఆనంద్ ,సుదీర్ సత్య కుమార్. రాములు. కుమార్. సచిన్.రామాచారి. విజయ్ కుమార్. విద్యార్థులు పాల్గొన్నారు..

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్




**చిన్న శంకరంపేట ఆగష్టు 12 (సిరి న్యూస్) :** హిందూ సంఘాలు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి కూల్చినందుకు నిరసనగా పెద్దమ్మతల్లి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం చిన్నశంకరంపేట మండలం నుండి విశ్వహిందూ పరిషత్ బిజెపి నాయకులు వెళుతుండగా వారిని అక్రమంగా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు వారు మాట్లాడుతూ భక్తి కోసం వెళ్తే కూడా ఇలా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి ఈ ప్రభుత్వ పాలనా సరిగా లేక ఇలా హిందుల మీద కక్ష సాధింపు చర్యలు తీసుకోవడం బాధాకరమైన విషయం అని రాబోయే రోజులలో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాగగౌని సురేష్ గౌడ్ జిల్లా నాయకులు, రోండ్ల నరేందర్ రెడ్డి మండల జనరల్ సెక్రటరీ, మూర్తి శంకర్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు తాళ్ల శివ శంకర్ మండల ఓబీసీ అధ్యక్షులు, నీళ్ల శ్యామ్ విహెచ్పి జిల్లా సెక్రెటరీని ముందస్తు అరెస్టు చేశారు.

# ఉత్తమ విద్యార్థి అభినందన సభ



**సదాశివపేట.ఆగస్టు 12 (సిరి న్యూస్)** : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సదాశివపేట శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థి అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏబీవీపీ తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి తోట లవణ్ కుమార్, మోటివేశినల్ స్పీకర్ శ్రీనివాస్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.విధ్యార్థి సంఘాలనగానే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దర్నాలు, రాస్తారోకోలు చేసి లుగా కనిపిస్తుంటాయి. కాని విద్యార్థి పరిషత్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి ఉద్యమాలు నిర్వహించడంలో ముందుండడంతోపాటు, విద్యారంగమంతా ఒక కుటుంబమనే భావనను విద్యార్థులలో కలుగ జేస్తున్నది. స్కాలర్షిప్లు, ఫీజు రీయంబర్స్మెంట్లు, సాఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కార్పోరేట్ కాలేజీల అక్రమాలు అధిక ఫీజులు, విద్యార్థుల ఆత్మహత్యలు, ప్రభుత్వ విద్యాలలోపేతం తదితర విద్యారంగ సమసయ్యల పరిష్కారం కోసం దర్నాలు, రాస్తారోకోలు, కలెక్టరేట్ ముట్టడి, అసెంబ్లీ సచివాలయ అంచెలంచెల భద్రతలను సైతం చేధించి దుసుకుపోవడం, తుపాకి గుండుకు గుండెను చూపి ఎంతటి తెగింపునైనా ప్రదర్శించడం అనేక సందర్భాలలో విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ప్రదర్శించినారు. విద్యారంగలో అవినీతి అక్రమాలను ఎప్పటికప్పుడు బయటపెట్టి విద్యా సంస్థలను పరిరక్షించిన సందర్భాలనేకం ఉన్నాయని వారు అన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం కోసం ఉత్తమ విద్యార్థి అభినందనసభలు, ప్రతిభా పురస్కారాలు, ఇంజనీరింగ్ విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడం కోసం సృజన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా నైపుణ్య మేనేజిమెంట్ విద్యార్థుల కోసం చేతన లా విద్యార్థుల కోసం, ధన్వంతరి, యువక్రాంతి క్రీడోత్సవాలు, స్త్రీశక్తి దివస్ విభిన్న కార్యక్రమాలను ఏబీవీపీ నిర్వహిస్తున్నది అన్ని వర్గాల విద్యార్థులకు కార్య విస్తరణ గాను ఏబీవీపీ వివిధ ఆయావాలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీస్తున్నాయి జల్, జమీల్, జంగల్, అనే నివాదంతో పర్యావరణ కార్యక్రమాలతో ముందుకు పోతుంది, 370 ఆర్టికల్ రద్దులో ఏబీవీపీ కీలక పాత్ర పోషించింది. విద్యార్థులకు నైపుణ్య కార్యక్రమాలు పర్సనాలిటీ డెవలమ్మెంట్ తరగతులు భవిష్యత్తు కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించడం జరుగుతుంది. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసే సమాజానికి ఉపయోగపడే లాగా వారిని తయారు చేయడం, మెడిసిన్ వాళ్లకు మెడిసిన్ గిరిజన విద్యార్థులకు వనవాసి పేరుతో వారి కార్యక్రమాలు నిర్వహించడం. రాష్ట్రీయ కళా మంచ్ పేరుతో విద్యార్థుల్లో ఉన్న కలలను వెలికి తీయడం ఇలా అనేక కార్యక్రమాలు విద్యార్థి పరిషత్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, సామాజిక సమరసత సాధన కోసం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎల్లప్పుడూ ముందు ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రాజు, నగర కార్యదర్శి కృష్ణ, ఖేల్ కన్వీనర్ వినయ్, నగర సంయుక్త కార్యదర్శులు శివమని, జశ్వంత్, ఉపాధ్యక్షులు మనోజ్, పాండు,నగర హాస్టల్ కన్వీనర్ రాకేష్. కార్యకర్తలు వల్లభ, అమరదీప్,సిద్దార్థ, ఓంకార్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రేజింతల్ సిద్ధి వినాయకుని సన్నిధిలో మాజీ కౌన్సిలర్



**అందోల్ 12 ఆగస్టు (సిరిన్యూస్)** : అందోల్ నియోజకవర్గం లోని ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న 17వ వార్డు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు కుటుంబ సమేతంగా ఉదయం రేజింతల్ సిద్ధి వినాయకుని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలను అందరూ బాగుండాలని కోరుకుంటూ ఆశీస్సులు పొందడం జరిగిందని రాబోయే ఎన్నికల్లో సజావుగా జరిగి కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని సిద్ధి వినాయకుని దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి సర్కారు కచ్చితంగా ఈసారి రాబోయే ఎన్నికల్లో విజయంక మోగించడం ఖాయమని చిట్టిబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గ ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని ఈసారి మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ స్వయంగా నేనే దగ్గర నుండి నియోజకవర్గ ప్రజల తరపున వారి సమస్యలను తీరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల బాగోగులే కాకుండా నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని చిట్టిబాబు పేర్కొన్నారు.

# రోడ్డు ఇబ్బందులను తీర్చిన కాంగ్రెస్ యువ నాయకుడు



**జహీరాబాద్ ఆగస్టు 12 (సిరి న్యూస్)** : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండల్ పరిధిలో గల పైడిగుమ్మల్ కాంగ్రెస్ యువ నాయకుడు బి సుమన్ ఆధ్వర్యంలో గ్రామ యువకుల సహకారంతో సేవలో నేను ముందుంటానని వారికి తోచిన సాయంతో రోడ్డు పై గతుకుల రోడ్లతో అవస్థలు చూసిన యువకులు గ్రామములో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పలు చోట్ల రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. ఎన్నో ఏండ్లుగా మరమ్మతులకు నోచుకోని కోహీర్ నుండి పైడిగుమ్మల్ వెళ్లే ప్రధాన రహదారుల్లోని గుంతల్లో ఇటీవల కురిసిన వర్షాలకు నీళ్లు చేరడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ ప్రజల , వాహనాదారుల కష్టాలను చూసి కాంగ్రెస్ యువ నాయకుడు అక్కడక్కడ రోడ్డుపై జెసిబీతో పొటికలు తీసి నీటి గుంటలలో నీరు నిలవకుండా కాలులోకి ప్రవహించే విధంగా చేయించినరు. అలాగే గ్రామ యువకులు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పైడిగుమ్మల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సి ప్రశాంత్, దండు లక్ష్మణ్ ,తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం కార్యదర్శి కాడి కరుణాకర్, కాంగ్రెస్ యువ నాయకుడు కాడి వినయ్ కుమార్ ,వార్డ్ మెంబర్ మధుకర్ ,వార్డ్ మెంబర్ మొగులయ్య, ఫాష, నర్సింగ్ రావు, చీమల ప్రేమ్ కుమార్, మోహన్, బడే వినయ్ కుమార్, బడే శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 69 అడుగుల జాతీయ జెండాతో ఉజ్వల విద్యార్థుల ర్యాలీ




**సదాశివపేట. ఆగస్టు 12 (సిరి న్యూస్)** : సదాశివపేట పట్టణంలోని ఉజ్వల జూనియర్ కాలేజ్ కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపక బృందం 69 వ స్వతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా 69 అడుగుల భారీ జాతీయ జెండాతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు చేసిన జాతీయ నినాదాలు పలువురుని ఆకర్షించాయి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎస్సై నాగేష్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే దేశం పట్ల దేశభక్తిని పెంపొందించుకోవాలని భవిష్యత్తులో జీవితంలో స్థిరపడి సమాజానికి దేశానికి ఏదో ఒక రూపంలో సేవ చేయాలని అన్నారు కళాశాల ప్రిన్సిపల్ కూచి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో జాతీయ భావం మరియు దేశం పట్ల దేశభక్తిని పెంపొందించే ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశమని విద్యార్థులు అన్ని రంగాల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రపంచ దేశాలు భారతదేశం యొక్క పేరును మొదటి స్థానంలో నిలవలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగేష్ ,పోలీస్ సిబ్బంది కళాశాల ప్రిన్సిపల్ కూచి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, డైరెక్టర్లు లెక్చరర్ విద్యార్థులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# కనీస వేతనాలు పెంచుతూ జీవోలను సవరించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదు ధర్నా
- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన సీఐటీయూ నాయకులు






**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 12 (సిరి న్యూస్) :** పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు పెంచుతూ జీవోలను వెంటనే సవరించాలని, కనీస వేతనాల సలహామండలి సిఫార్సులు అమలు చేయాలని, 2021లో జారీ చేసిన ప్రిలిమినరీ జీవోలను యథాతథంగా గెజిట్ చేయాలని, వేతనాల పెంపులో సుప్రీంకోర్టు సిఫార్సులు పరిగణంలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులకు కనీస వేతనాలు పెంచుతూ జీవోలు జారీ చేయాలని జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసి అనంతరం జిల్లా కలెక్టర్ కి సిఐటియు నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ రాష్ట్రమేర్పడిన పదేండ్లలో నాలుగు కనీస వేతనాల సలహా మండళ్లు చేసిన సిఫార్సులను బుట్ట దాఖలు చేశారని అన్నారు గత బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు కనీస వేతనాలను పెంచడంలో నిర్లక్ష్యం చేశారని అన్నారు. కనీస వేతనాలు సలహా మండలి సూచనలను తీసుకొని 73 రకాల షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలకు పెంచాలని వేతలకు వత్తాసు పలుకుతుందని అన్నారు.. కార్మిక వ్యతిరేక విధానాలను ప్రభుత్వం విడనాడాలని అన్నారు. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున కార్మికుల పోరాటాలు తప్పవని హెచ్చరించారు.. హక్కుల సాధనకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, సిఐటియు నాయకులు రమేష్, శంకర్ లింగం, మహేష్, నరేష్, మైపాల్, లక్ష్మణ్, ప్రవీణ్, ఎల్లయ్య, సునీత, నర్సమ్మ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కిటకిటలాడిన గణేష్ గడ్డగుడి




**పటాన్ చెరు, ఆగస్టు 12 (సిరి న్యూస్):** శ్రావణ మాసం, పైగా సంకట హర చతుర్థి కావడం తో మండల పరిధిలోని రుద్రారం గణేష్ గడ్డ లోని గణేష్ దేవాలయం లో మంగళ వారం భక్తులు కిక్కిరిసి పోయారు. ఉమ్మడి జిల్లా నుండి భక్తులు పోటెత్తారు. ఉదయం నుండే ప్రత్యేక పూజలు, అభిషేకా లు నిర్వహించారు. వందల సంఖ్య లో భక్తులు రావడం తో దేవాలయ అధికారులు భక్తుల కు ఎలాంటి ఇబ్బంది రాకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

## స్వయంభు వరసిద్ధి వినాయకుని దర్శించుకున్న
# పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**న్యాల్కల్ ఆగస్టు 12 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల్ రేజింతల్ సిద్ధి వినాయక టెంపుల్ లో అంగారకీ సంకటహర చతుర్థి మహోత్సవం సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్. అంజి రెడ్డి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి. రేజింతల్ సిద్దివినాయక దేవస్థానం లో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో న్యాల్కల్ మండల అధ్యక్షులు మల్లేష్. జహీరాబాద్ నాయకులు గొల్ల భాస్కర్ యాదవ్.రమేష్ రెడ్డి. వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# అక్రమ వెంచర్, నాలాల మూసి వేతతతో చెరువును తలపిస్తున్న రోడ్లు

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ నరోత్తం



**జహీరాబాద్. ఆగస్టు 12 (సిరి న్యూస్) :** రియల్ ఎస్టేట్ వ్యాపారులు నాళాలు మూసి వేస్తూ అక్రమంగా వేసిన వెంచర్ వల్ల ఈ రోజు జాహిరాబాద్ పట్టణం అల్లోల్,భరత్ నగర్ రోడ్డు ఈ రోజు కురిసిన వర్షానికి పూర్తిగా జలమయం అయ్యాయి ఆ రోడ్డుపై వాహనాలు కూడా నడవలేని పరిస్థితి ఈ రోజు నెలకొన్నది రియల్ వ్యాపారుల అక్రమ వెంచర్ల వల్ల నీటి ప్రవాహానికి వాగుకు కల్వర్టు కు అడ్డంగా గోడ కట్టారని దీన్ని నిర్మూలించాలని వాగును కుదిస్తున్నారని చెప్పిన అధికారులు పట్టించుకోలేదు, ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధుల అండదండలతోనే ఈ విదంగా అక్రమ వెంచర్ లు వెలుస్తున్నాయి. ఇటువంటి పరిస్థితి వస్తుందని గతంలోనే పత్రికా ముఖాంగా ప్రజలకు అధికారులకు తెలియజేయడం జరిగింది ఇప్పటికైనా ప్రజలు పూర్తిగా తెలుసుకొని సురక్షితమైన వెంచర్ లను ఎన్నుకొని ప్లాట్లు కొనుగోలు చేయాలని విన్నవం, ఈ రోజు ఈ విధంగా ఈ రోడ్డు పూర్తిగా జలమయం అయిందంటే ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమే.ఈ పరిస్థితికి కారణమైన ఇరిగేషన్,మరియు ఆర్&బీ అధికారులపై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్.

# నిండుకుండలా నారింజవాగు

- స్థానిక ఎమ్మెల్యే సందర్శన



**జహీరాబాద్ ఆగస్టు 12 (సిరి న్యూస్) :** జహీరాబాద్ కొత్తూరు (బి) ప్రాంతంలో నిండు కుండల మారిన నారింజ ప్రాజెక్టు ను పర్యలించిన ఎమ్మెల్యే మాణిక్ రావు గత రెండు ముడు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు కారణంగా నిండు కుండల మారిన నారింజ ప్రాజెక్టు ను పర్యలించిన శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు సందర్శించి, నీటి ప్రవాహాన్ని, కెపాసిటీ నీటి విడుదల, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకుంటున చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు ,అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎమ్మెల్యే తో పాటు గా మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మోహియుద్దీన్, మాజి కౌన్సిలర్ అబ్దుల్లా,యువ నాయకులు ముర్తుజా,దీపక్ తదితరులు ఉన్నారు..



# సంగారెడ్డి విద్యాపీఠంలో విశేష సౌర విద్యా యాగ మహోత్సవం



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 12 (సిరి న్యూస్) :** సంగారెడ్డి మండలం ఫ సే ల్వాది కేంద్రంలోని గురు దత్త ఆశ్రమంలోని, విద్యాపీఠం ఆశ్రమంలో ఈనెల 15,16,17,తేదీలలో సౌర యాగం మహోత్సవం విజయవంతం చేయాలని బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచంలోనే మొదటిసారిగా అరుదైన సూర్య మెరుఉ నూ దర్శించుకుని, మూడు రోజులపాటు విద్యా గణపతి, అపరాజిత, నవయాతన, శ్రీ విద్యా సంప్రదాయంలో 12 రకాల విశేష అర్చనలు, 108 విశేష ప్రసాదాలు, లక్షల సూర్య నమస్కారాలతో ప్రపంచంలోనే తొలిసారిగా సూర్య మెరు ఉ, నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో కావున భక్తులు, అధిక సంఖ్యలో ప్రజలు, పాల్గొని సౌరవిద్యాయాగ మహోత్సవం తిలకించాలని సిద్దాంతి కోరారు. మీడియా సమావేశంలో విద్యాపీఠం సహా అధ్యక్షులు, ప్రశాంత్ కుమార్, సభ్యులు తోపాజి అనంత కిషన్ భక్తులు పాల్గొన్నారు.

## రాజ్యాంగానికి నాలుగవ పిల్లర్ మీడియా

- బ్రహ్మకుమారీస్ డైరెక్టర్ బీకే. సుమంగళ



**సంగారెడ్డి మున్సిపాలిటీ ఆగస్టు 12 (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణంలోని రాజంపేటలో బ్రహ్మకుమారీస్ సంస్థలు మీడియా వారికి రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, బ్రహ్మకుమారీస్ సంస్థ డైరెక్టర్, బి.కె సుమంగళ పాల్గొన్నారు. రాజ్యాంగానికి నాలుగో పిల్లర్ మీడియాని ఆమె తెలిపారు. మీడియాలో పనిచేసే వ్యక్తులు ఈ రోజుల్లో చాలా సమయం బిజీగా ఉంటారు. అయినప్పటికీ కొంత సమయాన్ని ధ్యానానికి కేటాయించి మానసికంగా శాంతి అనుభూతి పొందాలని తెలిపారు. కార్యక్రమంలో బీదర్ బ్రహ్మకుమారి సెంటర్ ఇన్చార్జి బి.కే. సునంద, బి.కే. అన్నపూర్ణ, బీ.కే. జగదీశ్వర్, బి.కే. రాజవర్ధన్, బి కే. సంతోష్, బి.కే. రాధిక, విశ్రాంత మండల విద్యాధికారి మరియు అడ్వకేట్ డి అంజయ్య, విశ్రాంత సైనికులు పాల్గొన్నారు.